# 5

# దేవదూతల గురించి క్రైస్తవులు ఏమని నమ్ముచున్నారు

KJV ప్రచురణలో లూకా సువార్త ఈ మాటలతో ప్రారంభమవుతుంది: "మన మధ్యను నెరవేరిన కార్యములను గూర్చి వివరముగా వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలుసుకొనుటకు వాటన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలుసుకొనియున్న నేనును నీ పేరట వాటిని గూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని ..." "నిశ్చయముగా జరిగినవని" క్రైస్తవులు నమ్మిన సత్యాలలో దూతలు ఉన్నాయన్నది వాస్తవం *మనం దేవ దూతలను నమ్ముచున్నాం.* ఎందుకు? ఈ పాఠ్య సరళిలో చర్చించిన విషయాలను నమ్మినట్లే: దేవదూతలు ఉన్నారని బైబిలు బోధిస్తుంది.

బైబిలు గ్రంథంలో దేవదూతలు, దేవదూతలు "కెరూబులని" పిలువబడ్డారు. (Heb.: *kerubim*) ఇంగ్లీషులో చెరుబిమ్. ఈ కెరూబులు ఏదేను వనానికి ముఖ్యద్వారం వద్దయున్నారు. ఆదాము హవ్వలు ఏదేను వనమునుండి బహిష్కరించబడినారు (ఆదికాండము 3:24). సొదొమ నాశనం చేయబడుతున్న సమయంలో లోతు కుటుంబీకులను చేతులు పట్టుకొని వారిని బైటకు నడిపించి విడిపించినది దేవదూతలే (ఆదికాండము 19:1, 16). ధర్మశాస్త్రాన్ని అందించడంలో సహకరించింది దేవదూతలే (అపొస్తలుల కార్యములు 7:53; గలతీయులకు 3:19; హెబ్రీయులకు 2:2). సింహాలనోట పడకుండా దానియేలును కాపాడింది దేవదూతలే (దానియేలు 6:22). బాప్తిస్మ మిచ్చు యోహాను పుడతాడని ముందుగా ప్రకటించింది దేవదూతలే (లూకా 1:11), యేసు జన్మం గురించి యోసేపు (మత్తయి 1:20) మరియు మరియాకు (లూకా 1:26–38), ముందుగా సూచనలు తెల్పింది దేవదూతలే. మరియు గొఱ్ఱెల కాపరులకు కూడ ఆయన జన్మ గురించి ప్రకటించారు (లూకా 2:9–14). యేసు శోధింపబడిన తర్వాత దేవదూతలు వచ్చి ఆయనకు పరిచర్య చేశారు (మత్తయి 4:11); మరియు ఆయన గెత్సెమనే వనంలో ప్రార్థించినప్పుడు దేవదూతలు ఆయనను బలపర్చారు (లూకా 22:43). లాజరు మరణించినప్పుడు దేవదూతలు అతణ్ణి అబ్రాహాము రొమ్మున ఆనుకొనియుండుటకు కొనిపోయినారు (లూకా 16:22). యేసు క్రీస్తు పునరుత్థాన సమయంలో ఒక దేవదూత సమాదిపై రాతిని దొర్లించాడు, ఆయన పునరుత్థానాన్ని గురించి ప్రకటించారు (మత్తయి 28:2, 5, 6; యోహాను 20:12). పేతరు యోహానులను దేవదూతలు చెర సాలనుండి విడిపించారు, ఒకసారి పేతురును కూడ విడిపించారు. హేరోదు దేవుని మహిమపర్చనప్పుడు దేవదూతలు అతణ్ణి మొత్తినారు, పౌలు ప్రయాణం చేస్తున్న ఓడ బ్రద్దలై పోడానికి ముందు ఎవరికి నష్టం జరగదు అంటూ అభయమిచ్చాడు (అపొస్తలుల కార్యములు 5:19; 12:7, 23; 27:23, 24). క్రీస్తు తిరిగివచ్చునప్పుడు ఆయనతో దేవదూతలు కలిసి వస్తారు (మత్తయి 25:31; 2 థెస్సలొనీకయులు 1:7). పరలోకంలో దేవుని సింహాసనం

చూట్టూ వుంటారు, ప్రభువును నిత్యము స్తుతిస్తుంటారు (ప్రకటన 7:11, 12).

దేవదూతల విషయం క్రైస్తవులేమని నమ్మాలి? దేవదూతల గురించి కొన్ని నమ్మకాలు అంతగా వాస్తవమైనవి కాదు సుమా! దేవదూతలు బూరి బుగ్గలతో పసిపిల్లలు అటూ యిటు తిరిగే అనుకుంటున్నారా? వారు రెక్కలు ధరించుకొని మేఘాలు మీద కూర్చొని వీణవాయిస్తున్న వాళ్ళు కాదు సుమా! చనిపోయిన తర్వాత మనుష్యులు దూతలుగా మారతారా? ఈ రోజుల్లో కొందరికి సహాయం చేయడానికి దేవదూతలు మనుష్యుల్లాగా మారతారా? ఈ విషయాలు యిలా ఎన్నింటిని వివరించుకుంటు పోయినా ఎన్ని ఆలోచనలున్నా బైబిలు యీ విషయాలకు కొత్తగా ఏమి కొలువ లేదు.

దేవదూతలను గురించి బైబిలు ఏమి చెబుతుందో కనుగొనాలంటే నాల్గు ప్రశ్నలకు జవాబును మనం వెదకాలి.

## దేవదూతలు ఎవరు?

"దూత" అనే మాటకు బైబిల్లో హెబ్రీ పదం (Heb.: *malak;* Gk.: *angelos*) అనగా "వార్తాహరుడు"[1] అని అర్థం. ఈ పదము దేవుని దూతలకు మాత్రమే వాడబడినవి (ఆదికాండము 32:1), సైతాను దూతలకు (మత్తయి 25:41), మరియు "ప్రభువు దూత" (అనేక సందర్భాలలో దేవుని ప్రత్యేక్షతను సూచిస్తుంది; నిర్గమకాండము 3:2). ఈ మాటలే మానవ వర్తమానికులకు లేదా ఆత్మీయ నాయకులకు వర్తిస్తూ వాడబడుతుంది (యెషయా 42:19; హగ్గయి 1:13; మలాకీ 3:1; మత్తయి 11:10).

## దేవదూతల యొక్క గుణలక్షణాలేంటి?

*దేవదూతలు సృష్టింపబడినవారు.* వారు దేవుని ద్వారా సృష్టింపబడినారు (నెహెమ్యా 9:6; కీర్తనలు 148:2–5; కొలొస్సయులకు 1:16 చూడుము). అందువల్ల, వారు దేవునితో సమానమైనవారు కాదు మరియు వారిని ఆరాధించకూడదు (కొలొస్సయులకు 2:18; ప్రకటన 19:10; 22:9)!

*దేవదూతలకు స్వేచ్ఛాచిత్తమున్నది.* దేవునికి విధేయత చూపు దేవతలు అని అందరికి తెలుసు (మత్తయి 6:10), అయినప్పటికి కొందరు దూతలు దేవునికి అవిధేయత చూపించడానికైనా వెనుకంజ వేయలేదు, అందువల్ల దేవుని కృపనుండి పడిపోయారు (2 పేతురు 2:4; యూదా 6).

*దేవదూతలు ఆత్మలు.* దేవదూతలు భౌతిక శరీరం లేనివి (హెబ్రీయులకు 1:7, 14); మనుషులవలె కనిపించగల ఆత్మ జీవులు. వారు భౌతిక దేహంలేని ఆత్మీయ జీవులు (లూకా 24:39) మరియు వారు సామాన్య మానవులకు కనుపించేవారు కాదు (2 రాజులు 6:17; లూకా 2:13). యేసు క్రీస్తు కూడ యిలా చెప్పియున్నాడు "పునరుత్థానమునమందు … ఎవరును పెండ్లిచేసికొనరు, పెండ్లి కియ్యబడరు వారు పరలోకమందున్న దూతలవలె ఉందురు" (మత్తయి 22:30). ఎలాగైతే, సమస్తమును సృష్టించిన వాక్యం శరీరధారియాయెనో (యోహాను 1:1, 14), ఈ ఆత్మీయ జీవులు అనేక సందర్భాల్లో మానవకృతిని ధరించి యున్నారు (ఉదా॥ ఆదికాండము 19:1, 16; లూకా 24:4; అపొస్తలుల కార్యములు 1:10 చూడుము).

*దేవదూతలు లెక్కకుమించియున్నారు.* తన పనిని నిర్వహించడానికి దేవునికనేకులైన దూతలున్నారు. హెబ్రీయులకు 12:22 "వేవేలకొలది దేవదూతలు" అంటూ చెబుతోంది. యేసు యిలా చెప్పియున్నాడు "ఈ సమయమున నేను నా తండ్రిని వేడుకొనలేననియు, వేడుకొనినయెడల ఆయన పండ్రెండు సేనా[2] వ్యూహములకంటే ఎక్కువ దూతలను ఇప్పుడే నాకు పంపడనియు నీవనుకొనుచున్నావా?" (మత్తయి 26:53); మరియు యోహాను యిలా చెబుతున్నాడు, "మరియు నేను చూడగా సింహాసనమును, జీవులను, పెద్దలను ఆవరించియున్న అనేక దూతల స్వరము వినబడెను, వారి లెక్క కోట్లకొలదిగా ఉండెను" (ప్రకటన 5:11[3]).

*దేవదూతలు తక్కువ సామర్థ్యం గలవారు.* దేవదూతలు శక్తివంతమైనవారైనప్పటికి (కీర్తనలు 103:20), వారికి దైవత్వం యొక్క గుణలక్షణాలు లేవు. దేవుడు ఒకే సమయంలో అనేక చోట్లవుండగల సామర్థ్యం గలవాడైనట్టు దేవదూతలు ఒక స్థలం నుండి మరో స్థలానికి ప్రయాణం చేయలేరు (లూకా 1:26; దానియేలు 10:12-14). దేవునికి సమస్తం తెలియును, కాబట్టి దేవదూతలకు తాను తిరిగివచ్చే సమయం తెలియదని యేసు చెప్పియున్నాడు (మత్తయి 24:36). దేవుని యొక్క రక్షణ ప్రణాళిక దేవదూతలకు పూర్తిగా తెలియదు అన్నాడు పేతురు (1 పేతురు 1:10-12).

*అధికారస్థాయిలో దేవదూతలది నిమిత్త మాత్రమే.* వారు దేవునికి విధేయులై యుండవలసిందే. సర్వశక్తిమంతుడైన దేవుని కుమారుని కంటె తక్కువ వారే (హెబ్రీయులకు 1:4-13), కాని మనిషికంటె ఎక్కువ (హెబ్రీయులకు 2:9). అంతేగాక అధికార స్థాయిని బట్టి వేరు వేరుగా వుంటాయని బైబిలు చెబుతుంది. కొత్త నిబంధనలో "ప్రధానదూత" గురించి ప్రస్తావింపబడింది (1 థెస్సలొనీకయులకు 4:16), మిఖాయేలు అను దూత "ప్రధాన దూత"గా (యూదా 9; ప్రకటన 12:7 చూడుము) చెప్పబడ్డాడు. "ప్రధాన అధిపతులలో" మిఖాయేలు, "మహా యధిపతియగు" మిఖాయేలు అంటూ (దానియేలు 10:13, 21; 12:1), చెప్పబడింది. మానవునికి దేవునియొద్ద నుండి సమాచారాన్నందించే దూతగా గాబ్రియేలు అను దూత వర్ణించబడినాడు (దానియేలు 8:16; 9:21; లూకా 1:19, 26). వాస్తవానికి వీరిద్దరు దూతగణమందు ప్రధానులుగాయున్నారు.[4] కెరూబులు (ఆదికాండము 3:24)[5] సెరాపులు (యెషయా 6:2, 3) అన బడిన పేర్లను బట్టి రెండు స్థాయిల్లో వీరున్నారని తెలుస్తుంది.

## దేవదూతలు చేసే పనేంటి?

దేవుని పక్షంగాను మనషి పక్షంగా దేవదూతలకు కొన్ని బరువు బాధ్యతలున్నాయి. వాటిని మనం చెడుగా అర్థం చేసుకొనేకంటే ఈ బాధ్యతలేమిటో బాగా చదివి గ్రహించడం మంచిది.

*దేవునితో వారికున్న సంబంధం.* దేవదూతలు **ప్రభువును** ఆరాధిస్తారు. వారే ఆయన సేవకులు వార్తాహరులు. మానవులకు దేవుని చిత్తాన్ని బయలు పర్చేవారు, అది తూచ తప్పక జరిగేలా చేసేవారు వారే, రక్షణ విషయంలో కూడ వారు చేయూతనిచ్చేవారుగా వుంటున్నారు. దేవుని ప్రజలకు రక్షణ కల్పించడం, వానిని కాపాడడం విడుదల చేయడం వారి పని. అపొస్తులులను వారు చెరసాలనుండి విడిపించారు (అపొస్తలుల కార్యములు 5:18,

19ఎ; నిర్గమకాండము 14:19, 20; 2 రాజులు 6:15-17 చూడము). ప్రతికారము చేసే పనికి పూనుకునేది వారే దేవుని శత్రువులను నాశనం చేసేది వారే, శిక్షించేదివారే (2 రాజులు 19:35; 2 సమూయేలు 24:16 చూడము). దేవుని పరిచారుకులగా వీరొక "పరలోక సైన్య సముహము"గా సమకూడతారు (నెహెమ్యా 9:6; కీర్తనలు 148:2 చూడుము).

*మానవునితో వారికున్న బాంధవ్యం.* మానవునికి దేవుని సందేశాన్ని బయలుపరచే వార్తాహరులుగా మరియు రక్షించుటకు, నశింపజేయుటకు యింకా యింకా కొన్ని మేలు కరమైన పనులు మనుష్యుల కోసం చేయు సమర్ధులుగా వున్నారు వీరు.

(1) మానవులను రక్షించి కాపాడతారు దేవదూతలు. ప్రజలను రక్షించడంలో ప్రధానమైన పాత్ర వహించారు. "నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును నీ పాదములకు రాయి తగులకుండ వారు నిన్ను తమ చేతులమీద ఎత్తి పట్టుకొందురు" అని కీర్తనలు 91:11, 12, అంటుంది. ఈ బాధ్యతలను దేవదూతలు ఎలా నిర్వహిస్తున్నారో వివరంగా చెప్పబడలేదు. ఒక్కొక్క వ్యక్తిని ఒక్కొక్క దేవదూత అపాయమునుండి కాపాడడానికి నియమించినాడని కొందరి ఆలోచన.

కొత్తనిబంధనలోని రెండు వాక్యభాగాలు కాపలాకాసే దూతల్ని గురించి వివరిస్తున్నాయి. మత్తయి 18:10 భాగంలో వివరించబడింది: "ఈ చిన్న వారిలో ఒకనినైనను తృణీకరింపకుండ చూచుకొనుడి. వీరి దూతలు, పరలోకమందున్న నా తండ్రి ముఖమును ఎల్లప్పుడు పరలోకమందు చూచుచుందురని మీతో చెప్పుచున్నాను" ఇదే విధంగా మరోచోట ఉన్నది, "అందుకు వారు నీవు పిచ్చిదానవనిరి అయితే తాను చెప్పినదే నిజమని ఆమె దృఢముగా చెప్పినప్పుడు వారు దూత అనిరి." అపొస్తలుల కార్యములు 12:15, చదవ బడిన ఈ వాక్యభాగంలో మనం గ్రహించగలిగినదేమంటే ప్రతివ్యక్తి ప్రక్కన ఒక దేవదూత వుంటూ కాపాడతాడని. కాని ఈ సిద్ధాంతాన్ని అనుకున్నంతగా వివరించబడలేదు.

దీనికి సరైన తర్జుమా బైబిల్ ఋజువు ఏమనగా దేవదూతలు క్రీస్తు యొక్క శిష్యులను కాపాడుతూ వుండెవారని. ఒక్కొక్క క్రైస్తవ వ్యక్తికోసం దేవదూతలు సహకరిస్తూ వుండొచ్చు. ప్రతి వ్యక్తి కోసం ఒక్కొక్క దేవదూత ఏర్పాటు చేయబడిందన్న వాస్తవాన్ని బైబిలు మాత్రం చెప్పడంలేదు. కాపాడే దూతలను గురించి ప్రత్యేకంగా ఆలోచించక దేవుని ప్రజలకు హానికలుగ కుండ వారిని సహజంగా కాపాడే బాధ్యత దూతలు వహిస్తున్నారు అనే సాధారణ నమ్మకం మాత్రమే మనం కలిగుండాలి.

> ఒక్కోసారి అకస్మాత్తుగా సంభవింపబోవు అపాయం నుండి లేక విపత్తునుండి కాపాడ్డానికి దేవుడు పంపించాడు అని వూహించుకునే మనం ఎంతో కృతజ్ఞతతో వుండాలి సుమా ...
>
> బాగా వేగంతో దూసుకొస్తు మనలను గుద్దేంత వరకు వస్తున్నప్పుడు మనం తప్పించబడితే, లేదా పొంగిపోతున్న నదిలోనుండి తప్పింపబడితే లేదా దొంగలభయంతోవున్న వీధిలగుండా ఎలాంటి నష్టం లేకుండా నడిచి బైటకొస్తే దేవుడు తన దూతను పంపించి మనలను కాపాడినాడని తలంచవద్దా? తద్వారా దేవునికి కృతజ్ఞతలు చెల్లించ వద్దా? అలా చేయడం మనకెంతో సబబుగా అనిపిస్తుంది కదూ.[6]

(2) ఈ రోజుల్లో దేవదూతలు మనుషులకు పరిచర్య చేస్తారు. ప్రజలకు దేవదూత ఎలా సహాయం చేస్తారో క్రొత్త నిబంధన స్పష్టం చేస్తుంది, హెబ్రీయులు 1:14, "వీరందరు రక్షణ

యను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?" దేవదూతలు "పరిచర్య చేసే ఆత్మలు" అలాంటప్పుడు ఎవరిపక్షంగా వారు సేవ లేక పరిచర్య చేస్తున్నారు? "ఎవరైతే రక్షణను స్వతంత్రించుకుంటారో వారికే." వారెవరు? క్రైస్తవులే సుమా! అందువల్ల దేవుని పిల్లల పక్షంగానే దేవదూతలు పరిచర్య చేస్తారు. ఎలా? వారేం చేస్తారు? పరలోకసైన్యసమూహాలు వారి పక్షంగా పని చేస్తారంటూ ఆలోచించడం ద్వారా, తెలుసుకోవడం ద్వారా ఎంతో ఆదరణ పొందుచున్నారు సుమా!

(3) మానవుల రక్షణపట్ల దేవదూతలు ఎంతో ఆసక్తితోవున్నారు. దేవుని నమ్మకమైన సేవకులుగా దేవుడేవిషయంలో ఆసక్తికరంగా అనగా మానవ రక్షణ విషయమై ఆసక్తి కల్గియున్నట్లు వీరు చూడ్డంలో కలత చెందినారు. తరతరాలుగా దేవుని విమోచనా ప్రణాళిక ఎలావుంటుందో వారు చూడ్డానికి ఎదురు చూస్తున్నారు (1 పేతురు 1:10–12). ఎవరైతే క్రీస్తును ఒప్పుకుంటారో వారి పేర్లు కూడా దేవదూతల సమూహమందు ఒప్పుకోబడుతాయి (లూకా 12:8). ఒక పాపి పశ్చాత్తాప పడినప్పుడు "అటువలె మారుమనస్సు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతలయెదుట సంతోషము కలుగునని మీతో చెప్పుచున్నాననెను" (లూకా 15:10; NIV).

సంఘం బాల్యదశలోయున్నప్పుడు వ్యక్తులయొక్క రక్షణ విషయమై ఎంతో పనికలిగియున్నారు (అపొస్తలుల కార్యములు 8:26; 10:3–7). ఏదెలావున్నా, మానవులకు దేవదూతలు మాత్రం రక్షణ సందేశాన్ని బోధింపలేదు. ఐతియోపీయుడైన నపుంసకునికి బోధించడానికి ఫిలిప్పును ఒక దూత పంపినాడు. అపొస్తలుల కార్యములు 8 మరియు 10 అధ్యాయంలో సువార్త ప్రకటింపబడుటకు పేతురుకు కబురు పంపవలసిందిగా కొర్నేలిని కోరినాడొక దూత అనగా సువార్తయొక్క "స్వాస్థ్యము" నిక్షేపము "మంటి ఘటముల"లో వున్నదని స్పష్టం చేయడానికి (2 కొరింథీయులకు 4:7). ఈ రోజున ప్రజలు రక్షించబడాలంటే వారికి సూవార్త ప్రకటించవలసింది దేవదూతలు – కాదు మనుష్యులే.

ఇక్కడ అర్థం చేసుకొనవలసిన ప్రముఖమైన విషయమేమంటే దేవదూతలు వారేమిచేయుదురో దాన్ని అర్థం చేసుకోవాలి అంటే ఈ రోజుల్లో దేవదూతలు చేయగల్గిందేమంటే మానవాకారంలో ప్రజలకు కనబడ గల్గడమే ఎంతో మంది చెప్పే వాస్తవాలమిదే దానికే గాను హెబ్రీయులకు 13:2: వాక్యాన్ని ఎత్తిచూపిస్తారు "కొందరు ఎరుగకయే దేవదూతలకు ఆతిథ్యముచేసిరి" మానవ కృతిలో దేవదూతలు ఈ రోజున తిరుగుతున్నారు అని మాత్రం ఈ వాక్యంలో చెప్పబడడంలేదు. అదిగాక అబ్రాహాము దేవుని వద్దనుండి వచ్చిన సందర్శకులకు ఆతిథ్యమివ్వడం గురించే యిక్కడ వాడబడింది (ఆదికాండము 18:1–8) అంటే ఆతిథ్య ఇవ్వడం యొక్క ప్రాధాన్యతను తెల్పడానికి మాత్రమే "ఈ రోజుల్లో ప్రజలు వారికి తెలియకుండానే దేవదూతలకు ఆతిథ్యమిస్తున్నారని" చెప్పబడడం లేదు. దేవుడు గనుక ఈ రోజున అపొస్తలుల ద్వారా ప్రవక్తల ద్వారా తన చిత్తాన్ని ప్రజలకు మాత్రం తెలియజేయడం లేదు గనుక ఆయన దేవదూతలు మనుష్యులకు మధ్యవర్తులుగా ఏమాత్రం పని చేయడం లేదు. మన మధ్యవర్తి యేసు క్రీస్తు మాత్రమే (1 తిమోతి 2:5).

### దేవదూతల గురించి మనమేం చేయాలి?

దేవదూతలందించే మేళ్లను పొందాలంటే, ఒక వ్యక్తి క్రీస్తు వైపుకు తిరగాలి రక్షించబడాలి,

ఒక వ్యక్తి గనుక రక్షింపబడితే దేవదూతలు ఎంతో సంతోషిస్తారో మనం గనక నమ్మకమైన క్రైస్తవులుగా, జీవిస్తుంటె దేవదూతలు దేవుని చిత్తాన్ని జరిగిస్తూ మనలను కాచికాపాడుతూ మనపక్షంగా పరిచర్య చేస్తున్నారన్న నిశ్చయిత కలిగి మనం వుండొచ్చు.

దేవదూతలను గురించి మనకెన్నో హెచ్చరికలు కావలసియున్నవి. మనం వారిని ఆరాధించ కూడదు, వారికి ప్రార్థించకూడదు, కొందరు "దేవదూతల్లాగా" నటించేవారిపట్లను, లేదా దేవుని నుండి పంపబడిన వర్తమానికులుగావున్న వారిని చూచి మనం మోసపోయి తప్పుదారి పట్ట కూడదు. పౌలు యిలా అన్నాడు, "మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక" (గలతీయులకు 1:8)! ప్రతి సందేశాన్ని మనం లేఖన భాగాలేల చెబుతున్నాయో దాన్ని బట్టి మాత్రమే పోల్చిచుకోవాలని దేవుడు కోరుచున్నాడు. ఏ వ్యతిరేక సిద్ధాంతమైన సరే – అది దేవదూతలనుండి వచ్చిందైనా సరే – మనం దాన్ని త్రోసివేయాల్సిందే!

**ముగింపు**

దేవదూతలు అనే అంశము టెలివిజన్ కార్యాక్రమంలోని పాత్రలు చకచకా కదిలి పోతున్నాయా అన్నట్లు మన మనసులకు తోస్తుంది. మన సంప్రాదాయకరమైన కట్టు కథల్లో పాత్రల్లాగా, ఈ దేవదూతలున్నాయని మనం ఆలోచించవచ్చు. బైబిల్ సత్యాలకు పుట్టుపురాణాల వివరణలకు ఏవిధంగా మనం పోలిక తీసుకొని రాకూడదు, దేవదూతల గురించి మనం ఎంత ఆలోచించినప్పటికి బైబిలు వారిపై ఏ లక్షణాలు ఆపాదిస్తుందో దానికిమించి వేరే వేరే లక్షణాలు మనం సృష్టించకూడదు.

బైబిలు దేవదూతల గురించి ఏమని బోధిస్తుందో అది మాత్రమే మనం నమ్మాలి. దేవదూతలున్నారని వారు మనలను కాపాడుతూ మనకు పరిచర్య చేస్తున్నారని ఆలోచిస్తున్నప్పుడు మనకెంతో ఆదరణ సమకూర్చుతుంది. మనకు మన పక్షముగావున్న సర్వశక్తిమంతుడైన దేవుడున్నాడు, ఆయన నిత్యవాక్యమున్నది, పరిశుద్ధాత్ముడున్నాడు మరియు "వేవేల" దూతగణంవున్నారు సుమా!

---

సూచనలు

[1]"దేవదూతలకు లేఖనాలలో 'దేవుని కుమారులు' (యోబు 1:6; 2:1), 'పరిశుద్ధ దూతలు' (కీర్తనలు 89:5, 7), 'ఆత్మలు' (హెబ్రీయులకు 1:14), 'జాగరూకుడు' (దానియేలు 4:13, 17, 23), 'సింహాసనములు,' 'ప్రభుత్వములు,' 'ప్రధానులు,' అధికారములు' (కొలొస్సయులకు 1:16), మరియు 'శక్తి' (ఎఫెసీయులకు 1:21)" (Wayne Grudem, "Angels," *Systematic Theology* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1994], 397). [2]ఒక సేనా అనగా ఆరువేలమంది సైనికులు. [3]ద్వితీయోపదేశకాండము 33:2; కీర్తనలు 68:17; దానియేలు 7:10. [4]"గాబ్రీయేలు దూత మనుష్యులకు పరిచర్య చేసే దూతగా ప్రాతినిధ్యం వహించాయి, కాని మిఖాయేలు దూత సాతానుతో పోరాడే మనుషులకు సమర్థకుడు ... యూదులు మిఖాయేలు దూతను ప్రధాన దూతగా భావించారు" (William Smith, "Michael," *The New Smith's Bible Dictionary,* rev. Reuel G. Lemmons [Garden City, New York: Doubleday & Co., 1966], 240). [5]ప్రత్యక్ష గుడారములోని నిబంధన మందసము మీద దూతల చిత్రాలను నిల్పడం మరియు గుడారంలోని తెరల అల్లికలు టిగిరాలు అల్లడం జరుగుతుంది తర్వాత కెరూబులు అని కూడ పిలుస్తాయి (నిర్గమకాండము 25:18–22; 26:1; సంఖ్యాకాండము 7:89; 1 సమూయేలు 4:4; 1 రాజులు 6:23–28; 8:7). [6]Grudem, 406.